

## గిద్దలూరు లో వైకాపా జెండా ఎగరాలి

- సీఎం జగన్

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 07 గురువారం సంపుటి : 28 సంచిక : 52

# వెలిగొండ ప్రాజెక్ట్ ను జాతికి అంకితం చేసిన సీఎం జగన్

## - మంచివాడు చంద్రశేఖర్ ను గెలిపించండి





అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రకాశం, నెల్లూరు, వైయస్ఆర్ జిల్లాల్లో దుర్భిక్ష ప్రాంతాల ప్రజల దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్ మోహన్ రెడ్డి సాకారం చేశారు.

2లో

# మన అన్నా రాంబాబు అన్న ను గెలిపించండి

## - సీఎం జగన్ మోహన్ రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్న ను మార్కాపురం నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం దోర్నాల మండలం కొత్తూరు వద్ద ప్రాజెక్టు ను జాతికి అంకితం చేసిన సందర్భంగా నిర్వహించిన సభలో సిఎం జగన్ మాట్లాడుతూ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి మన అన్నా రాంబాబు అన్నను మార్కాపురం ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు.

2లో

## మంత్రి కాన్వాయ్ ఢీకొని వ్యక్తి మృతి

### - ఆగకుండా వెళ్ళిన మంత్రి కాన్వాయ్



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కాన్వాయ్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కేశినేని పల్లె వద్ద బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. సిఎం జగన్ కార్యక్రమం లో పాల్గొనేందుకు విజయవాడ నుంచి దోర్నాల వెలుతున్న క్రమం లో కాన్వాయ్ లోని వాహనం ఆటోను ఢీకొట్టింది. ఈ సంఘటన లో మండలం లోని రాజుపాలెం కు చెందిన ఇజ్రాయెల్ మృతి చెందాడు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.కాగాఘటన వద్ద మంత్రి సురేష్ ఆగకుండా వెళ్ళడం తీవ్ర విమర్శల కు దారితీసింది. గతంలో కూడా మంత్రి సురేష్ కాన్వాయ్ ప్రమాదకారణంగా ఒక కుటుంబం దిక్కులేనిదైంది.

## త్రిపురాంతకేశ్వరుని దర్శించుకున్న చెవిరెడ్డి



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండల కేంద్రం త్రిపురాంతకం లోని త్రిపురాంతకేశ్వర స్వామి వారిని, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ని ఒంగోలు పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దర్శించుకున్నారు.వీరికి ఆలయ అర్చకులు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. చెవిరెడ్డి వెంట త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, రాష్ట్ర ఓసీ యూత్ అధ్యక్షుడు గోవింద రెడ్డి,మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిద్దలూరు లో వైకాపా జెండా ఎగరాలి - సీఎం జగన్

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి కి అండగా ఉండి, మంచి మెజారిటీఇవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెళ్లను పూర్తి చేసి జాతికి అంకితం చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సభావేదిక మీద నుంచి,సిఎం జగన్, నాగార్జున రెడ్డి ని పరిచయం చేస్తూ గిద్దలూరు లో మన జెండా ఎగరాలి అని అన్నారు. ముందుగా ఎమ్మెల్యేకేపీ నాగార్జున రెడ్డి, సిఎం జగన్ కు పుష్పగుచ్చం అందచేసి ఆహ్వానం పలికారు.

# వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేసిన సీఎం జగన్

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన నల్లమలసాగర్‌కు కృష్ణా జలాలను తరలించేందుకు వీలుగా మొదటి టన్నెల్‌ను 2021, జనవరి 13 నాటికి పూర్తిచేయించిన సీఎం జగన్.. రెండో టన్నెల్ తవ్వకం పనులను ఈ ఏడాది జనవరి 21 నాటికి పూర్తిచేయించి వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్ ఇవాళ జాతికి అంకితం చేశారు. నాడు తండ్రి వైయస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేశారు.నేడు కొడుకుగా సీఎం హోదాలో వైయస్ జగన్ ప్రారంభోత్సవం చేశారు. యుద్ధ ప్రాతిపదికన వెలిగొండ ప్రాజెక్ట్ జంట సొరంగాలు పూర్తి చేయించారు. ఆసియాలోనే అత్యంత పొడవైన సొరంగాలను పూర్తి చేసిన ప్రభుత్వం. ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని సీఎం జగన్ నిలబెట్టుకున్నారు.ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన సందర్భంగా బుధవారం దోర్నాల వద్ద నిర్వహించిన సభలో మాట్లాడుతూ, అద్భుతమైన ప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు, వెలిగొండ ప్రాజెక్ట్ 20 ఏళ్ల కల నేడు నేరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు.

### నెరవేరిన 20 ఏళ్ల కల

"మహానేత వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయన కొడుకుగా ఈ ప్రాజెక్ట్ నేను పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. 15.25 లక్షల మంది తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది" అని సీఎం జగన్ అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతోప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో మెట్ట ప్రాంతాలకు 4 లక్షల 47వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని సీఎం తెలిపారు.ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమంతటం మంచి జరిగే ప్రాజెక్ట్ అవుతుందని తెలిసి కూడా ఈ టన్నెల్ పూర్తి చేయటంలో గతప్రభుత్వం నత్త నడక పనులు చేసిందని సీఎం ఆరోపించారు. రెండు టన్నెళ్లు ఉన్నాయి ఒక్కోకటి 18. 8కీ. మీ. ఉంటుందని,ఇందులో 2004- 14 వరకు 20 కీ.మీ పనులు పూర్తిచేశారని అదే 2014-19లో కేవలం 6.4 కి.మి. పనులు మాత్రమే పూర్తైయ్యాయని తెలిపారు. మీ బిడ్డ ప్రభుత్వంలో దాదాపు 11 కీ. మీ టన్నెల్ పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన అందించామని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమం చేపట్టినందుకు సంతోషంగా ఉందని ఉద్ఘాటించారు.యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ని సభకు పరిచయం చేసారు. మంచివ్యక్తిని గెలిపించాలని కోరారు.అలాగే గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మార్కాపురం ఎమ్మెల్యే గా పోటీలో ఉంటారని,మన అన్నా రాంబాబు అన్న కు మంచి మెజారిటీ ఇవ్వాలని కోరారు. గిద్దలూరు ఎమ్మెల్యే గా పోటీలో ఉన్న మార్కాపురం ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి కి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు, పురపాలక శాఖ మంత్రి సురేష్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు వైవీ సుబ్బారెడ్డి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు , కెపి నాగార్జున రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మన అన్నా రాంబాబు అన్న ను గెలిపించండి

ఈ సందర్భంగా సిఎం జగన్, నవ్వుతూ రాంబాబు ను దగ్గరకు తీసుకుని మాట్లాడడం గమనార్హం. దీనికి ముందు హెలిప్యాడ్ వద్ద సిఎం జగన్ కు, ఎమ్మెల్యే అన్నా రాంబాబు పుష్పగుచ్చం అందచేసి ఆహ్వానం పలికారు.

# మృతుడి బంధువుల రాస్తారోకో




## - కారకులపై చర్యలు తీసుకోవాలని ఎరిక్షన్ బాబు డిమాండ్

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలంలోని కేశినేనిపల్లె సమీపంలో బుధవారం వేకువజామున మంత్రి ఆదిమూలపు సురేశ్ ఎస్కార్ట్ వాహనం ఢీకొని నార్నెపాటి ఇజ్రాయెల్ మృతి చెందిన విషయం తెలిసిందే. మంత్రి ఆపకుండా తన వాహనంలో వెళ్లిపోయారు. దీనిపై ఆగ్రహించిన మృతుల బంధువులు మండలంలోని రాజుపాలెం వద్ద హైవేపై సాయంత్రం రాస్తారోకో చేశారు. మంత్రి సురేష్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**కారకులపై చర్యలు తీసుకోవాలి - ఎరిక్షన్ బాబు**

కేశినేనిపల్లి వద్ద మంత్రి ఆదిమూలపు సురేష్ కాన్వాయ్ ఢీకొని రాజుపాలెం గ్రామానికి చెందిన ఇజ్రాయిల్ మృతి చెందిన వార్త తెలుసుకొని యర్రగొండపాలెం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు హుటాహుటిన వైద్యశాలకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పోలీసులతో ప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఘటనపై విచారణ చేసి బాధిత కుటుంబానికి నష్టపరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ ని కలిసిన ఎయంసీ మాజీ చైర్మన్ గుంటక



అగ్ని న్యూస్, మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్టు ను జాతికి అంకితం చేసేందుకు బుధవారం కొత్తూరుకు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద మార్కాపురం మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి జిల్లాలో నాలుగు సార్లు ఏఎంసి ఛైర్మన్‌గా పని చేశారని, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ గెలుపుకు విశేష కృషి చేశారని తెలిపారు. దీంతో సిఎం జగన్ ఏం సుబ్బన్న అంటూ ఆయనను ఆప్యాయంగా పలుకరించి ఆరోగ్యం బాగుందా అంటూ కుశల ప్రశ్నలు వేశారు



# హెూంగార్డ్స్ స్థానికత పై సీఎం తో చర్చించిన కేపీ నాగార్జున రెడ్డి

అగ్ని న్యూస్, గిద్దలూరు:పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండు టన్నేళ్లను పూర్తి చేసి దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో ప్రారంభానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి హెూం గార్డ్ స్థానికతపై విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కి చెందిన యువత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హెూంగార్డ్స్ గా సెలెక్ట్ అయ్యి 2014 తెలంగాణ విభజన తర్వాత చాలా మంది తెలంగాణలోనే ఉండిపోవాల్సి వచ్చిందని,అన్ని ప్రభుత్వశాఖ లో ఉద్యోగస్థులను వారి స్థానికత ఆధారంగా మార్చారు, కాని కొంతమంది హెూంగార్డ్స్ ని మార్చలేదు అని సిఎం జగన్ దృష్టికి తీసుకు వెళ్లారు.స్థానికతపై గిద్దలూరు నియోజకవర్గనికి చెందిన కొంతమంది హెూంగార్డ్స్ కేపీ నాగార్జునరెడ్డి దృష్టికి తీసుకురాగా, నాగార్జున రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్ రెడ్డి తో చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే స్థానికత ఆధారంగా ఆంధ్రప్రదేశ్ కి వస్తారని సిఎం హామీ ఇచ్చారు అని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు.దీనితో హెూం గార్డ్ లు హర్షం వ్యక్తం చేశారు.

# సి యం జగన్ ను కలిసిన ఆళ్ల



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: వెలిగొండ ప్రాజెక్ట్ జాతికి అంకితం చేయుచున్న సందర్భంగా దోర్నాల మండలం కొత్తూరు వద్ద గల వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం మోహన్ రెడ్డిని త్రిపురాంతకం మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు ఆళ్ల ఆంజనేయ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి మీరు సిఎం అవుతారని అన్నారు.



# ముఖ్యమంత్రి జగన్ ను కలిసిన చైర్మన్ చిర్లంచర్ల

అగ్ని న్యూస్,మార్కాపురం: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెళ్లను పూర్తి చేసి బుధవారం దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో జాతికిఅంకితం చేసేందుకు విచ్చేసిన అపర భగీరదుడు ,ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు.సిఎం జగన్ కు, చిర్లంచర్ల శాలువ వేసేందుకు ప్రయత్నం చేయగా, జగన్ ఆ శాలువా తీసుకుని, మార్కాపురం మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ కు వేశారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అరెస్ట్ లతో ఉద్యమాలను ఆపలేరు

### - సిఎం జగన్ పై పలు పార్టీల నాయకుల విమర్శలు





అగ్ని న్యూస్,మార్కాపురం: శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం దోర్నాల మండలంలోని కొత్తూరు గ్రామం వచ్చారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే ఎలా జాతికి అంకితం చేస్తారని బీజేపీ, సిపిఐ,జనసేన,టీడీపీ నాయకులు ప్రశ్నించారు. సిఎం కార్యక్రమం అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు.అందులో భాగంగా నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, సిపిఎం కార్యదర్శి డి. సోమయ్య, బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు , యువమోర్చా రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి లను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయకుండా కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రాజెక్టును ప్రారంభించడం ప్రజలను వంచించడమేనని విమర్శించారు.ఫీడర్ కెనాల్ పనులు పూర్తి కాలేదని, మరోవైపు ముంపు గ్రామాల బాధితులకు ఆర్ ఆర్ ప్యాకేజీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మొక్కుబడిగా ప్రారంభోత్సవం చేయడం ప్రజలను మరోసారి మోసం చేయడమేనని అయన విమర్శించారు.

# ఈ ఎన్నికలు ప్యాకేజీ స్టార్లకు.. ప్రజా సేవకులకు మధ్య జరుగుతున్న యుద్ధం



### - మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికలు మార్కాపురం నియోజకవర్గం లో ప్యాకేజీ స్టార్లకు,ప్రజా సేవకులకు మధ్య జరుగుతున్న యుద్ధం అని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 16 వ వార్డులో మనకోసం – మన కందుల మరియు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. పూర్తి కానీ వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి విచ్చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ పశ్చిమ ప్రాంత ప్రజలను మరొకసారి మోసగించారని, ముంపు గ్రామాల ప్రజల నోట్లో మట్టి కొట్టారని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం అంతా ఎన్నికల స్టంట్ అని సామాన్య ప్రజలే మార్కాపురంలో చర్చించుకుంటున్నారని, ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంతో మరొకసారి ఈ ప్రాంత ప్రజలను మోసగించారు అని వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంతోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి సాధ్యమని అన్నారు.వచ్చే ఎన్నికల్లో మార్కాపురం ప్రజలు ప్రత్యేక జిల్లాకు ఓటు వేస్తారా లేక వైసిపి విధ్వంసం పాలనకు ఓటు వేస్తారో ఆలోచించాలని నాకు ఓటు వేస్తే మార్కాపురం ప్రత్యేక జిల్లా సాధిస్తానని వైసీపీకి ఓటు ప్రజలకు విధ్వంసం పాలన బహుమతిగా ఇస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మానేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి,మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతమ్మ, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సాధిక్, పట్టణ తెలుగు మహిళలు, పట్టణ తెలుగుదేశం జనసేన నాయకులు, 16 వ వార్డు తెలుగుదేశం జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు

# అన్న దానం



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని రాచర్ల రోడ్ నందు ఉన్న మానసిక వికలాంగులకు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జే వి నారాయణ, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు,అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు,జిల్లా ప్రచారకన్వీనర్ ఆర్ కాసులు,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ బీజెవైఎం అధ్యక్షులు ఆలపాటి సాయి చరణ్,జిల్లా ఓ బి సిఉపాధ్యక్షులు కే ప్రవీణ్ గౌడ్,జిల్లా ఓ బి సి కార్య దర్శి నున్న వీరచక్రము పాల్గొన్నారు.

## అట్టహాసంగా

# సత్య జన్మదిన వేడుకలు




అగ్ని న్యూస్, ఒంగోలు:కొండేపి నియోజకవర్గంలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కొండేపి శాసనసభ్యులు డోలా వీరాంజనేయ స్వామి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్ఎండీ షరీఫ్, మాజీ శాసనమండలి చైర్మన్ వర్ల రామయ్య, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం,మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, సత్యఅభిమానులు, పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపించి వైయస్సార్ పార్టీని ఇంటికిపంపే విధంగా కృషి చేయాలని కార్యకర్తలను నాయకులు కోరారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అన్నా





అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి పట్టణంలో పలు అభివృద్ధిపనుల కు గిద్దలూరు శాసన సభ్యులు,మార్కాపురం ని యోజకవర్గ వైసీపీ సమనవ్యకర్త బుధవారం శంకుస్థాపన చేసారు.పొదిలి టౌన్ లో సి.సి రోడ్డు పనులకు ఎమ్మెల్యే అన్నా శంకుస్థాపన చేసి మాట్లాడారు. జగనన్న పాలనలో అన్ని వర్గాల వారికీ మంచి జరిగిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం అభ్యర్థి గా నన్ను,ఎంపీ అభ్యర్థి గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోపలువురు వైసీపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సిఎం జగన్ తో జంకె సరదా కబుర్లు

అగ్ని న్యూస్, మార్కాపురం: వెలుగొండ ప్రాజెక్టు రెండు టనెల్స్ జాతికి అంకితం చేయుట కు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, రాష్ట్ర ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పైలాన్ వద్ద సిఎంజగన్ మోహన్ రెడ్డి,జంకె వెంకటరెడ్డితో సరదాగా చేతిలో చేయివేసి కబుర్లు చెప్పడం విశేషం. జంకె వెంకటరెడ్డి ని,నవ్వుతూ చేతితో గుద్దినట్లు గా పలకరించారు. జంకె వెంకటరెడ్డి కూడా సాధారణంగా తనను కలిసేందుకు వచ్చిన వారితో అలాగే సరదాగా ఉంటారు. అలాంటిది సాక్షాత్తు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, తనతో అలా ఉండడం తో జంకె ఆనందంగా కనిపించారు.





పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511



# తండ్రి ని గెలిపించాలని కోరుతూ తనయుడు ప్రచారం






## - చైతన్య ప్రచారానికి విశేష స్పందన

అగ్ని న్యూస్, పొదిలి: గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య బుధవారం నుండి పొదిలి నగర పంచాయతీలో ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా పొదిలి లోని అద్ద రోడ్డులోని దివంగత మహానేత వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే అన్నా తనయుడు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచారం ప్రారంభించారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 11 ,12 వార్డులో ఎమ్మెల్యే అన్నా తనయుడు ప్రతి ఇంటింటికి తిరిగి తన తండ్రి అన్నా రాంబాబుని,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాన్‌గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా క్రిష్ణ చైతన్య మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నదే అన్నారు. గత ఎన్నికల్లో గిద్దలూరు ప్రజలు తన తండ్రి అన్నా రాంబాబు ని రాష్ట్రంలోనే రెండవ మెజారిటీ తో గెలిపించారన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ, ప్రజా సేవే లక్ష్యంగా భావిస్తు, అందరి మంచి కోరుకునే తన తండ్రి ని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ముందుగా పొదిలి మండల వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అన్నాక్రిష్ణ చైతన్యని ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో పొదిలి మండల, పట్టణ వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల కన్వీనర్ లు, జెసియస్ ఇంచార్జి లు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ నీటి ట్యాంకర్ బిల్లులు మంజూరు చేయించండి

## - సీఎం జగన్ ను కోరిన జడ్పిటిసి చలమారెడ్డి




అగ్ని న్యూస్,పెద్దారవీడు: దోర్నాల మండలంలోని కొత్తూరు వద్ద గల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయుటకు వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డిని పెద్దారవీడు మండల జడ్పిటిసి ఏరువా చలమా రెడ్డి  బుధవారం కలిశారు. ముందుగా పెండింగ్ లో ఉన్న ట్యాంకర్ ల బిల్లులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే 15 నెలల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినవారికి యం బుక్ లు తయారు చేసి వెంటనే నీటి బిల్లులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న నియోజక వర్గంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయుటకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయాలని కోరారు.అంతే కాకుండా మండలం లోని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన  ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తొందరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్ ను కలవడానికి సహకరించిన మంత్రి అదిమూలపు సురేష్, నియోజకవర్గ ఇన్చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ కు చలమారెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.




RK అగ్ని న్యూస్ The Power Of Truth
07 గురువారం, మార్చి 2024




**అన్నా రాంబాబు**
గిద్దలూరు శాసనసభ్యులు,
మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)